❖ **పంట సేకరణ :** కలబంద మొక్క తాజా ఆకులు 60 సెం.మీ. పొడవు 10 సెం.మీ. వెడల్పు, 1.5 - 2.0 సెం.మీ. మందం కలిగినవి ఉదయం వేళలో కాని సాయంత్రం వేళలో కాని సేకరించాలి. బాగా పెరిగిన తరువాత సంవత్సరంలో 3 సార్లు ముదిరిన ఆకులు సేకరించవచ్చును. కలబంద ఆకులే కాకుండా పిలకలను కూడా సేకరించి అమ్ముకోవచ్చును.

❖ **దిగుబడి :** కలబంద ఆకులు - మొదటి సం॥లో ఎకరాకు 25,000 కిలోలు, రెండవ సం॥ 30,000 కిలోలు దిగుబడి వచ్చును.

❖ **గమనిక :** నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ సరళి ఆర్థికాంశాలను ప్రభావితం చేస్తాయి.

❖ **ఉపయోగములు :** కలబంద పత్రాల్లో రసాయనికంగా అలాయిన్, గ్లైకోసైడ్ మిశ్రమంగా ఉండి బార్బలాయిన్, ఐసోబర్బలాయిన్, బి-బార్బలాయిన్ వంటి ఐసోమర్‌లు ఉంటాయి. కలబంద ఆకులను నేత్రరోగాల నివారణ, అల్సర్ల నివారణ, చర్మ వ్యాధుల నివారణ, కాలేయ వ్యాధులు, కుష్టు వ్యాధి, మొలలు, మానసిక రుగ్మతలలో వాడతారు. కలబంద జెల్‌ను చర్మ సౌందర్య క్రీముల తయారిలోను, ప్లీహమునకు సంబంధించిన వ్యాధులను నివారించడంలో, విరేచనకారిగాను, ఋతుక్రమాన్ని క్రమబద్ధ చేయడంలో వాడతారు. కలబంద జెల్‌ను వడదెబ్బ, అధిక వేడి, కాలిన గాయాలకు పైన వ్రాసినచో ఉపశమనం కలుగుతుంది. కుమారి ఆసవం, రజ:ప్రవర్తనీవంటి ఆయుర్వేద మందుల తయారీలోను ఉపయోగిస్తారు.


**తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు**

6వ అంతస్థు, TSGLI బిల్డింగ్, తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాదు - 500 001.
ఫోన్ : +91 40 66364094, 24764096. website : www.tsmpb.in
E-mail : tsmapb@gmail.com


# కలబంద సాగు వివరములు
## (అలో వెరా)



| | | |
|---|---|---|
| సాధారణ నామము | : | అలో వెరా |
| శాస్త్రీయ నామము | : | అలో వెరా |
| కుటుంబము | : | ఆస్ఫోడెలియేసీ |
| ప్రాంతీయ నామము | : | కలబంద |
| వాణిజ్యనామము | : | అలోవెరా |
| ఉపయోగపడు భాగములు | : | ఆకుల మధ్యలో ఉండె గుజ్జు (జెల్) |


**తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు**

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ

# కలబంద

(అలో వెరా)

- **పరిచయము :** అలో వెరా అనే శాస్త్రీయ నామము కల్గిన ఈ మొక్క ఆస్ఫోడెలియోసీ కుటుంబానికి చెందినది. కలబందగా పేరు గాంచిన ఈ మొక్క తెలంగాణ అన్ని ప్రాంతాల్లో సాధారణంగా కనిపిస్తుంది. కలబందలో ఆకులు మందంగా ఉండి, రసయుతమై అంచులందు ముళ్ళు కలిగి ఉంటాయి. ఇది ఎడారి ప్రాంతాల్లో కూడా పెరగ గలిగే ఆకుపచ్చని బహు వార్షిక మొక్క. 30 నుంచి 60 సెం.మీ. ఎత్తు పెరుగుతుంది. ఆకులు 60 సెం.మీ పొడవు, 10 సెం.మీ. వెడల్పు, 1.5 నుంచి 2 సెం.మీ. మందం ఉంటాయి. నవంబరు, ఫిబ్రవరి మాసాల మధ్య ఒక మీటరు ఎత్తు పెరిగే కాడపై ఎరుపు కలిసిన పసుపు పచ్చ వర్ణము గల పుష్పాలు ఏర్పడతాయి. అలోవెరా మొక్కల నుండి వచ్చే పసుపు వర్ణ రసాన్ని ఎండబెట్టి మూసాంబరాన్ని తయారు చేయడమనేది ప్రాచీన కాలంలోనే భారతీయ ఆయుర్వేద వైద్య విధానంలో ఉంది.



- **వ్యాప్తి :** భారతదేశములో రాజస్థాన్, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహరాష్ట్ర, కర్ణాటక మొదలగు రాష్ట్రాలలో కలబంద సాగు ఎక్కవగా జరుగుతుంది.
- **నేలలు :** కలబంద అన్ని రకాల నేలలో సాగు చేయబడుతుంది. కాని తేలిక నేలలో కలబంద సాగు అధిక ఫలితాల్ని ఇస్తుంది. నీరు నిల్వ ఉండేప్రదేశాలు కలబంద సాగుకు పనికి రావు.
- **వాతవరణం :** కలబంద వివిధ రకాల వాతవరణ పరిస్థితులలో పెంచవచ్చును. దీన్నికి తక్కువ వర్షపాతం, ఎక్కువ వేడి ఉన్నప్రదేశాలలో కూడ పెంచ వచ్చును. ఈ మొక్క తక్కువ ఉష్ణోగ్రత మరియు మంచు ప్రదేశాలలో పెంచడం కష్టం
- **పంటకాలం :** కలబంద నాటిన తరువాత 10 నెలలో మొదటి కోతకు వచ్చును. తదుపరి నాలుగు నెలలకు ఒకసారి ఆకులు సేకరించ వచ్చును. ఈ పంట 5 సం॥ల వరకు దిగుబడిని ఇస్తువుంటుంది.
- **విత్తన మోతాదు :** కలబంద వేరు/పిలక మొక్కల ద్వారా ప్రవర్ధనము చెందుతుంది. ఎకారకు 8 -10 వేల పిలకల వరకు నాటుకోవచ్చును.
- **విత్తే దూరం :** మొక్కల మధ్యదూరం 90x45 సెం.మీ. వరకు పెట్టవచ్చును.
- **ఎరువులు :** ఎకారకు 8-10 టన్నుల పశువుల పేడను ఎరువుగా వెయ్యాలి. ప్రతి సంవత్సరం ఎకరాకు అంతే మోతాదు ఎరువును వెయ్యాలి. ఇది కాకుండా 20:20:20 కి.గ్రా N:P:K ఎరువును అధిక ఉత్పత్తి కొసం వాడవచ్చును.
- **అంతరకృషి :** కలబందను వర్షాధారంగా మరియు నీటి పారుదుల ద్వారా కూడ పెంచవచ్చును. నీటి పారుదల ద్వారా పెంచిన పంటలో అధిక దిగుబడి వస్తుంది. వేసవి కాలంలో మరియు వర్షాభావ పరిస్థితులలో నీటి సదుపాయం కల్పించడం అవసరం. కలబంద సాగులో క్రమము తప్పకుండా కలుపు మొక్కలు తీసివేయాలి. మొక్కల చుట్టు త్రవ్వడం మరియు మొదల్లలో మట్టి పోయడం చేస్తుండాలి.
- **సిఫారసు చేయబడిన ప్రవర్ధన పద్ధతి :** వేరు పిలక మొక్కలు
- **సస్యరక్షణ :** కలబంద పంటకు ఆశించు తీవ్రమైన తెగుళ్ళు ఏమీలేవు అయితే ఇటీవల కాలంలో ఆకు మచ్చ తెగులును భారతదేశంలో గుర్తించడం జరిగింది.